"యానాదులో... యర్రగడ్డలో...
యానాదులో... యర్రగడ్డలో...
జిల్లేడు చెట్టు కింద...
జిల్లేడు... జిల్లేడు చెట్టుకింద..."

ఓరేయ్ రంగీ!... ఆ ఎవకేంటే!... పోలిగాడికి గ్యాపకానికి రాక తకబికలాడి పోయినాడు.

ఎంత బుర్ర గింజుకున్నా... గుంట్లో ఎలకపిల్లలా లుకలుకమంటదే గానీ నోట్లోంచి పాటిన కాలి ముక్క వూడిపల్లా.

ఈపాలి రంగెత్తుకుంది

యానాదులో... యర్రగడ్లో...
యానాదులో... యర్రగడ్లో...

సంపేసి, ఆ పాట్నే నెత్తు గడగడ తాగేటర్ట. ఈల్లూ ఆ సంతలాగానే ఉన్నట్టుంది. సచ్చానలు సచ్చగా కనిపిత్తే ఇకంతే. కాల వొడ్డన్నె కుంపటి బెట్టేత్తారు. కలుకురాళ్లు... కొంగలు గింగలు ఆ సట్టుపక్కాం కులికినట్టు దెర్పినా... లటుక్కున మందుబెట్టేసి... మంట బెట్టేత్తారు.

సేయే పిల్లో... బుడ్డడ్ని సూత్తుండు ఏ సాం బొక్కలో ఏలు పెట్టేసినా... సవి సెరువు... నె వొత్తా...

పోలిగాడు బొడ్లో కొంగలకి సేపల మందుందో... ఎగురుల్లో జారిపోయిందో సూస్కోని గెనందాట్నాడు.

రారా! బొట్నాకొడకా!... మీ అయ్య మాంచుసొర్గా ఉండదు. కొక్కిరాయిలు పడ్తే నీకు శెడ్డీ కుట్టేస్తా...

# యానాదులో... యర్రగడ్లో...!

జిల్లేడు చెట్టు కింద... ఓరి మావా నాకొచ్చేసి నాదిరో...

సంబరంగా కేకలేసేసింది రంగి.

ఓశోశ్! నాకూ వొచ్చేసినాది

'యానాదులో... యానాదులో...'

ఈపాలిద్దరూ ఎన్టోరి సిన్మాల్లో డ్యూయెట్టులాగా పాడేసినారు. కాసేపా ముక్కలే రుబ్బుడు రోళ్లలో మసాల ముక్కలాగా నాన్నాయి. ఆ తర్వాత్తర్వాతే గ్యాపకానికి రాలా. మొగుడూ పెళ్లా లిద్దరూ శెవుల్లో గుసగుసలు సెప్పేసుకుని

'అప్... అంతే... ఇంక సాటేందోశా' అనుకునేసినారు. ఇయ్యన్నీ ఆల్లకేటీ ఇసేసం గాదు.

బుడ్డ పోలిగానికి పుట్టగోసీ కట్టేద్దామని గోసిపాత తీసుకొచ్చి సుట్టూతా దిప్పుతుంటే రంగి పుసిక్కున నవ్వింది. ఇప్పటి సంగతి గాదిది. ఎప్పుడో పాడినప్పుడ్డి "మొలతాడు బిగదీయకుండా గోసెట్టా పెడ్తావేరా మావా' అంటేగాని తాడు గ్యాపకానికి రాలేదు పోలిగాడికి - అట్టాటి నరసిది.

గెనాలమీద మా రాజుల్లా...

భూమంచి రెడ్డల్లా... మహా ఫోజుగా నడుత్తుండారు రంగి - పోలిగాడు... ఈడెవకాల బుడ్డ పోలిగాడు. పొద్దున్న లెగిసింది మొదుల్కోని ఈల్లని సూత్తే... మారీదు ఎదరగ్గా ఎలిపోయి యుద్దం సేత్తన్న ట్టుంట్రు

ఓ యబ్బో!... రంగేమో!... ఓ సేతిలో గ్యాలంకర్ర బుజానేస్కోని, బొడంకర్ర మోస్కపోతుంటే శీకుష్నుడి పెళ్లాంలా యుద్దానికి బోతున్నట్టుంటది. పోలిగాడేం తక్కువ తిన్లా... ఓ సేతిలో సర్గోలు, మరో సేతిలో సూరుకత్తి... సూత్తేసాలు... మడ్సని నిలువునా పాడిసేసి భూంలో పాతేట్టు... అంతా బడాయి.

బుడ్డ పోలిగాడు... ముక్కుల్లో సీమిడి సీదుకోలేక పోయినా... అమ్మో! భలే గడుగ్గాయి. ఆడి సీమకల్లకి సీతాకోక సిలకలు కాదు... తూనీగలు దొరికినా సాలు... సచ్చినట్టే లెక్కా... జమాను.

ఇంతకీ ఈల్లు జేసే పనేందంటే నయ్యో!... అప్పట్లో ఏసయ్యా కాలాన... ఆదిమానేలు పులుల్ని

ఒహోయ్! అంటా రంగి బుడ్డపోలిగాడి శెయ్యి వడిసి పట్టేస్కోని బురద గంట పక్కకెల్లి ఎరల డబ్బా ఒళ్లో పోస్కుంది.

మద్దినాలైంది.

పోలిగాడు కొక్కిరాయిలకి సేపల్లో మందు ముంచి పెట్టాడు. అక్కణ్నుంచి సేలగట్ల మీన కుసింత దూరం ఎలిపోయి, గెట్ల నారంబడి అడుగులో అడుగేస్తూ... దొంగనాగా... ఎలకల కలుగుల్లో సర్గోలు దించినాడు. ఒక బొక్కలో దించితే... ఇంకో బొక్కలోంచి కిసకిస లాడ్తూ లగెత్తోతుండయ్ ఎలకలు. 'ఓశ్! నీయమ్మ!' అనుకుని నాలుగు బొక్కలనిండా మట్టి గెడ్డలు దిగ్గొట్టి కలుగు తొవ్వాడూ పోలిగాడు.

సిక్క కేడ్క పోతావే!... నాయువ్వ!

సందిలాటెల్క...

సందికొక్కులాంటెల్క!... నీ య వ్వ...!

దొరికేసినాయ్! ఒక్కటొండు గాదు నాల్గు తోకలన్నింటికీ మెలిబెట్టి, ముడి సుట్టేడు.

దూరంగా...

దూర్దూ... రం... గా!...

అబ్బొరేయ్! కొక్కిరాల్లు... ఓయమ్మో!... అన్నే సుందాయేందబ్బా!... అన్నీ సిక్కిపోతాయా!...

వూపిరాళ్లా... పోలిగాన్కి...

> పెరట్లో అరటి చెట్టు వేయాలంటే భయపడేవాళ్ళు చాలామంది వున్నారు. 'అరటి చెట్టు అరిష్టం' అనే విషయం జనాల్లో ఎలా ఏర్పడిందో తెలీదుకానీ వీరేశలింగం పంతులుగారు తమ పెరట్లో అరటిచెట్టునాటి సమాజ వ్యతిరేకి అయి సంఘ సంస్కర్త అయ్యారు. అయితే వాస్తుశాస్త్ర రీత్యా అరటి చెట్టు పెరట్లో వుండదగినదే. గృహావరణలో పాలుకారే చెట్లు అనగా మర్రి, జువ్వి మొదలగునవి వుండరాదు. అదే విధంగా ముళ్ళ పొదలు వుండకూడదు. అరటి, జాజి, మొగలి,


Jyoti
KITCHEN QUEEN
MIXER & GRINDER
- Three Stainless Steel Jars
- Unbreakable Caps
- Most Powerful Motor 500 Watts
- 60 Minutes Rating



Guarantee 24 months & Life Long Free Service.

Distributors for A.P.
Ravi EMPORIUM
1-5-3/5, Musheerabad,
Hyderabad-48.
Phone : 62535

పెట్టు సాటువున్నక్కి విక్కి విక్కి మూశాడు. ఓశోక్... వాల్లుధింకా... ఓర్దేవుడా!... పోలేరల్లీ!... ఇంకో వాల్లు ఉదేప్ కొట్టేట్టు శెయ్ తల్లీ!...

వాల్లయిదులు... ఎంతా?... ఐదేదు పది. పది... పదీ!... పదీ ఐదూ... ఓర్నాయనో పదేను... సాల్... సాల్... ఎప్పుడో పొద్దన్నా సారా! ఎధవ వాయార్లి... ఇయ్యాల పీకల్నిండా పట్టేప్పేత్తా!

పోలిగాడికి కలలొచ్చేత్తుండాయి.

రంగి ఇమానం రెక్కలు గట్టుకుని సారా యంగడికాడ వాలిపోయింది. వొల్లు దెలీకండా లాగేత్తుం(డు. లోటా మీద లోటా... అబ్బురే...!...

శెత్! అన్నీ ఎల్లిపోతుండయ్!

శీ! శీ! తల్లే!... పోలేరల్లే!... నీకు దండం పెట్టే దండగే!...

## బి.మునిరత్నంరెడ్డి



వూసురుమన్నాడు పోలిగాడు.

మద్దివాల దాటిపోయింది. కొక్కిరాయిలంటే గుడ్డి కొక్కిరాయిలేం గాదు. ఆటికీ తెల్సు ఏది సమో, ఏది మంచో!...

తెలివొచ్చీసినా దీట్కి- మన్కే రాలా...

* * *

గారయ్యో!... వాల్లు కొక్కిరాళ్ల.

ఎంత్తిత్తుండావ్! రంగి దాబు

ఒసె ముయ్యే! ఆ(రూపాలిప్పివా - లెక్క దెలీలా? గారయ్య కసురుతూ ఆ(రూపాలేం సైగోరో!... జతా (రూపాల. రెండు జతల పన్నెండో!... పోలిగాడు వామ్పదు.

ఏ(టో! పోలిగా!... కొత్త బేరం. నాకు సెప్తుండవ్! గుడ్డి కొక్కిరాయేటి... జతా(రూపాలేంటి?... మందు పట్టాసివాప్పుడే!...

ఈసారి బుస్ మన్నాడు గౌరవయ్యగోరు.

అద్గాదో! మా బుడ్డ పోలిగాడు సెడ్డీ ఏస్కోవాలని మా ఇదైపోతుండూ!... గౌరి లాగిలాగి రాగం తీసేపింది.

'ఒసె వేనూ పంట్లాం తొడుగ్గోవాల. మువ్విస్పే గుడ్డి కొక్కిరాలికి పన్నెండిత్తే!, ఇద్గో... ఈ లుంగీ కాదు... పుట్టగోసెట్కోవాలా...! అట్లానే రాగం తీశాడు గౌరయ్యగోరు, ఇసుర్గా ఆ(రూపాలు పేలబెట్టి.

అంతే!...

అం... తం... తే!...

బేరం కుదిరిపోయింది. ఆ(రూపాలు...

కొదార్లచ్చులుండాయిప్పుడు!...

రంగి ఎగిరి గంతెయులా...

పోలిగాడు దిక్కులు మూసేపివాడు.

దూ... రం... గా!...

దూ... ర్దూ... రంగా!...

బుడ్డ పోలిగాడు పుట్ట గోసెట్కోని...

పుల్లాకు లేర్తుండతు...

ఇప్పుడెగిరి గంతేసింది రంగి.

ఓరి మావో!... పిక్కేసివాదిరో!... అరిసేసింది రంగి.

ఏందశేది!... బిత్తరపోయిందు పోలిగాడు.

యావాదులో... య(రగడ్లో!...

యావాదులో... య(రగడ్లో...

జిల్లేదు శెట్టుకింద...

శెట్టు కింద...

ఓరి మావో!... శెట్టు కిందేటిదెల్సా?...

అదే అరుపుతో అడిగేసింది రంగి

ఏందశా?

పుల్లాకుల్లో!...

ఔవశే! పోలిగాడికే దెల్సిపోయింది.

ఈపాలిద్దరూ ఎత్తుకున్నారు.

యావాదులో... య(రగడ్లో!...

జిల్లేదు శెట్టు కింద పుల్లాకులో!...

యావాదులో!... య(రగడ్లో!......

## పెరట్లో అరటి చెట్టు వుండవచ్చా?

సంపెంగ వృక్షములు వుండడం చాలా మంచిది అవి వాస్తురాజ వల్లభం (గంథ కర్త సూచించారు.

గృహావరణలో పాలుకారే చెట్లుంటే ధన నాశనము, ముండ్ల చెట్లు శ(తు భయము కలగజేస్తాయి. పనస చెట్టు కొబ్బరి చెట్లు, వేప చెట్లు దానిమ్మ చెటు పూల చెట్లు ఇవన్నీ గృహంలో నివసించేవారికి ఎంతో మేలు చేస్తాయి.

గృహావరణలో రేగు, కుంకుడు చెట్లు పెంచడం మంచిది కాదు. అయితే (పతి ఇంటిలో తులసి మొక్క తప్పకుండా పెంచుకోవలసిన అవసరం వుంది.

ఇంటి ఆవరణలో తూర్పు, ఉత్తరము, ఈశాన్యముల వైపు బరువులుండకూడదు కాబట్టి, ఆయా దిశల్లో ఏ విధమైన




మొక్కలూ, చెట్లూ పెంచకూడదు. ముఖ్యముగా బలమైన చెట్లు పై దిక్కులలో పెంచడం ఆ కుటుంబానికి మేలు చేయదు. కాగా, కొన్ని దుష్పరితాల్ని అందులో నివసించే వాళ్ళు ఎదుర్కోవలసివస్తుంది.

దక్షిణ దిశ, ఆగ్నేయం, పడమర, నైఋతి చెట్లు పెంచుకోడానికి శా(స్త్ర సమ్మతమైన దిక్కులు. అందువల్ల (పతి వాళ్ళూ తమతమ గృహావరణలో పైన సూచించినట్లు చెట్లు పెంచుకోవచ్చు.

—"పాదిల"